పదోతరగతి పరీక్షలు ప్రారంభం

- జిల్లాలో తొలిరోజు ప్రశాంతం
- 99.70శాతం విద్యార్థుల హాజరు
- కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్
- అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

నాగర్‌కర్నూల్/అచ్చంపేట/చారకొండ/ఉప్పునుంతల/లింగాల/అమ్రాబాద్/ తిమ్మాజిపేట/కొల్లాపూర్, పెద్ద కొత్తపల్లి/ పెంట్లవెల్లి/ వెల్దండ/కల్వకుర్తి రూరల్, మార్చి 21: జిల్లాలో పదోతరగతి వార్షిక పరీక్షలు మొదటిరోజు శుక్ర వా రం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలో మొత్తం 60పరీక్షా కేంద్రాల్లో 10,557 మంది విద్యార్థులకు 10,528 మంది హాజరుకాగా, 29 మంది గైర్హాజరైనట్లు డీఈవో రమేశ్‌కుమార్ పేర్కొన్నారు. దీంతో తొలిరోజు 99.70 శాతం మంది పరీక్షల రాశారన్నారు. అదనపు కలెక్టర్ అమరేందర్, డీఈవో రమేశ్‌కుమార్‌తో కలి సి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సీఎన్ఆర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని కేంద్రాలను తనిఖీ చేశారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలకు అనుమతించకూడదని ఎగ్జామినర్లకు సూచించారు. మొదటిరోజు పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీసింగ్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. అంతకుముందు ఉదయం 8 గంటలకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో జిల్లా పోలీస్‌శాఖ నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైర్‌లెస్‌సెట్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని 18పోలీస్‌స్టేషన్ల పరిధిలో 60 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులకు పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్నాపత్రాల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులకు పోలీస్‌స్టేషన్ నుంచి ప్రశ్నాపత్రాల తరలింపుతోపాటు పరీక్షల అనంతరం జవాబు పత్రాలను సీల్‌చేసి పోస్టాఫీస్‌లో అందజేశారు.

దోమలపెంటలో పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ సంతోష్

జిల్లాకేంద్రంలో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ అమరేందర్

అచ్చంపేటలో పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. దోమలపెంట ప్రభుత్వ ప్రాజెక్టు ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ సంతోష్ అకస్మికంగా తనిఖీ చేశారు. చారకొండ మండలంలో పది పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. ఉప్పునుంతలలో శుక్రవారం పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.లింగాల మండలంలో పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. అమ్రాబాద్ మండలంలో పదోతరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పరీక్షకు ఆరు మంది గైర్హాజరైయినట్లు ఆయన తెలిపారు. తిమ్మాజిపేట మండలంలో పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. స్క్వాడ్ బృందం పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. కొల్లాపూర్ మండలంలో మొదటి రోజు పది పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో మాత్రం ఇద్దరు గైర్హాజరయ్యారు. పెద్దకొత్తపల్లి మండలంలో మూడుకేంద్రాలల్లో శుక్రవారం జరిగిన పది పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. వెల్దండ మండలంలో పదోతరగతి పరీక్షలు ప్రశాంతంగాజరిగాయి. పెంట్లవెల్లి మండలంలో ప్రశాంతంగా పది పరీక్షలు నిర్వహించారు. కల్వకుర్తి మండలంలో పదోతరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనాయి. పట్టణంలోని జెడ్పీ బాలుర హైస్కూల్‌ను కల్వకుర్తి ఆర్డీవో తాసీల్దార్ ఇబ్రహీంతో కలిసి పర్యవేక్షించారు.

చారకొండలో నెంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

కల్వకుర్తిలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న పోలీసులు

పెంట్లవెల్లిలో పరీక్షలు రాసి వస్తున్న విద్యార్థులు

తిమ్మాజిపేటలో విదార్థులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంఈవో

ప్రతి మనిషికి ఇన్సూరెన్స్ అవసరం

కానిస్టేబుళ్ల కుటుంబాలకు చెక్కులను అందజేస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, మార్చి 21: ప్రతి మనిషి ఇన్సూరెన్స్ పాలసీ చేసుకోవడం ఎంతో ముఖ్యమని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇద్దరు కానిస్టేబుళ్ల కుటుంబాలకు ఎస్‌బీఐ బ్యాంక్ ఇన్సూరెన్స్ పాలసీ నుంచి వచ్చిన చెక్కులను శుక్రవారం ఎస్పీ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. 2009 బ్యాచ్‌కు చెందిన కె.రామస్వామి ఏఆర్ కానిస్టేబుల్ 1094, 2013 బ్యాచ్‌కు చెందిన శ్రీనూనాయక్ పోలీస్‌కానిస్టేబుల్ 3168 మృతి చెందిన విషయం తెలిసిందే. ఎస్‌బీఐలో ఇన్సూరెన్స్ పాలసీని చేసుకోవడంతో రామస్వామి శాలరీ ప్యాకేజీలో అకౌంట్ ఉన్నందున ఇన్సూరెన్స్ రూ.కోటి భార్య సత్యవతికి, శ్రీనూనాయక్ పోలీస్ శాలరీ ప్యాకేజీలో అకౌంట్ ఉన్నందున ఇన్సూరెన్స్ డబ్బులు రూ.75 లక్షల చెక్కును అతని భార్య చంద్రకళకు ఎస్పీ చేతుల మీదుగా బ్యాంకు అధికారులు అందజేశారు. అదేవిధంగా ఎస్‌బీఐ బ్యాంక్‌లో కస్టమర్‌గా ఉన్న శివుడు ప్రమాదంలో మరణించడంతో రూ.20 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ సునీత, అదనపు ఎస్పీ రామేశ్వర్, నర్సింహా, జగన్, గౌస్‌పాషా, గోలి శ్రీనివాస్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ఆశవర్కర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

పీహెచ్‌సీ ఎదుట ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

వెల్దండ, మార్చి 21 : ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆశవర్కర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న డిమాండ్ చేశారు. శుక్రవారం పీహెచ్‌సీ ఎదుట ఆశవర్కర్లు ధర్నా నిర్వహించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అనంతరం వైద్యులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశవర్కర్లు మంగమ్మ, సుజాత, బాలమణి, యాదమ్మ, వసంత, భారతి, రోజా, లక్ష్మమ్మ, పద్మావతి, రాణిబాయి ఉన్నారు.

ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం

ర్యాలీ నిర్వహిస్తున్న అటవీశాఖ

అమ్రాబాద్, మార్చి 21 : అమ్రాబాద్ టైగర్ రిజర్వుపరిధిలో ప్రపంచ అటవీ దినోత్సవాన్ని శుక్రవారం అటవీశాఖ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది మండలంలోని మన్ననూర్ గ్రామంలో ర్యాలీ నిర్వహించి అడవుల ప్రాముఖ్యత, వన్యప్రాణుల సంరక్షణ, అగ్ని ప్రమాదాల నివారణ తదితర అంశాలను వివరించారు. అనంతరం మండలంలోని మల్లాపూర్ చెంచుపెంటల్లో డాక్టర్ ఎస్బీ రాయ్ ఐబీఆర్ఏడీ చెంచుపెంటల్లో చెంచుల జీవన విధానాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎఫ్డీవో రామ్మూర్తి, పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Gudla Ramulu S/o Gudla Bakkaiah, aged 44 years, Occ: Agriculture, R/o H.No.3-48/1, Manganoor Village,Bijinepally-Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower**, నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY:
All that the part & Parcel of Dismantled residential house No.12-156/D, now as open place, exent 147.7 Sq. Yards, situated within the limits of Bijinepally Village, and Mandal Koilkonda Mandal, Nagarkurnool Dist.
Bounded by: East: 30ft Road, **West:** PlotNo.5, **North:** PlotNo.3, **South:** Open place of others.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

నాగర్‌కర్నూల్ టౌన్, మార్చి 21 : ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి జిల్లాలో భీమవరం కల్వర్టు కాల్వ దగ్గర దీపు అనే ట్రాన్స్ జెండర్‌ను బన్ని అనే యువకుడు అతి కిరాతకంగా నరికి చంపిన ఘటనపై నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ట్రాన్స్ జెండర్లు నిరసన వ్యక్తం చేశారు. బన్ని అనే నిందితుడిని వెంటనే ఉరితీసి ట్రాన్స్ జెండర్లకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.327 of 2024
Between
PAVAN MITRA CHITS (P) LTD., BR. MAHABUBNAGAR through Manager & Authorised signatory Sri M.Naresh Kumar S/o Chandra Shekar Reddy, aged 45 years, R/o Mahabubnagar.
... Disputant / Claimant
And
1. D. Usha Rani, W/o D. Yedukondalu, aged 59 years, Occ: House hold, R/o H.No.1-7-33, APHB Colony, Gadwal toan and District - 509 125.
2. D. Eshwaraiah, S/o Anjilaiah, aged 50 years, Occ: Teacher / HM at ZP High School, Komshetpally Vg. Gandeed Mdl, Mahabubnagar Dist. R/o H.No.4-43, Mohammadabad Vg. & Mdl, Mahabubnagar Dist.
3. D. Vaimala, W/o Shyam Sunder, aged 40 years, Occ: Sr. Asst. O/o D.E. Electrical at Gadwal town and Dist., R/o H.No.1-4-184, Bayamma Thota, Mahabubnagar Town and Dist.,
4. P. Narsimha Chowdary S/o Radhakrishna Murthy, aged 56 years, Occ: Conductor No. 280850, RTC Bus Depot, Mahabubnagar town, R/o H.No.3-83, Jai Nagar of Dhanwada Vg. & Mdl, Narayanepet. ...Opponents 1 to 4
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **29-03-2025** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

పత్రికా ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది, ఏమనగా, నా క్లయింట్ అయిన చింతకాయల కవిత భర్త లింగస్వామి, వయస్సు 39 సం॥లు, వృత్తి : గృహిణి, నివాసం ఇంటి నెం.20-19/బి, వేంకటేశ్వర కాలనీ, అచ్చంపేట పట్టణం, నాగర్‌కర్నూల్ జిల్లా గారు అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెం.310 లో గల ప్లాట్ నెంబర్ 167, విస్తీర్ణం 160.25 చ॥ గ॥లు = 134.61 చ.మీ. గల దానిని సన్న కొమ్ముల నిర్మలమ్మ (నిర్మల) భర్త తిరుపతి రెడ్డి, వయస్సు 57 సం॥లు, వృత్తి గృహిణి, నివాసం ఇంటి నెం.11-131, వినాయకనగర్, అచ్చంపేట పట్టణం, నాగర్‌కర్నూల్ జిల్లా గారి వద్ద పైన తెలిపిన ఆస్తి (ప్లాట్) రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2472/2022, తేది:11-07-2022 నాడు రూపాయలు 1,78,000/- లకు కొనుగోలు చేసినారు. ఇట్టి ప్లాట్‌కు హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.168, పడమర: ప్లాట్ నెం.162, ఉత్తరం : ప్లాట్ నెం : 167, దక్షిణం : ఎపియస్ఇబి భూమి & 25 ఫీట్ల రోడ్డు. ఇట్టి సేల్ డీడ్ ఒరిజినల్ డాక్యుమెంట్ తెల్కపల్లి బస్ స్టాండ్ నుండి తెల్కపల్లి తహశీల్దార్ కార్యాలయమునకు తేది:05-03-2025 నాడు ఉదయం 11-00 గం॥లకు పోవుచుండగా మధ్యలో పడిపోయినది. ఇట్టి డాక్యుమెంట్ ఎవ్వరికైనా దొరికినయెడల **9346179339** నెంబర్‌కు తెలియజేయగలరు. లేదా క్రింది చిరునామాకుతెలుపగలరు.
పోల్కంపల్లి రామ్మోహన్ రావు, బి.ఎ., ఎల్.ఎల్.బి
న్యాయవాది / నోటరీ, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ జిల్లా.
సెల్ : 9494888072

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, **SYED WAHED ALI QURESHI** S/o **SYED AHMED ALI QURESHI**, Passport No: **R0632867**, R/o: 1-10-59, Shashab Gutta, Mahabub Nagar - 509001, changed my name as **SYED ANWAR**.
NT-MBNR

CHANGE OF NAME
★ I, **ABDUL SALEEM** S/o **ABDUL KAREEM,** Passport No: **M 6260811,** R/o : 5-4-85/7/D/4, Tayyab Nagar, Mahabub Nagar - 509001. changed my name as **ABDUL KALEEM.**
NT-MBNR

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ॥ 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

బిజినేపల్లి, మార్చి 21 : ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని మంగనూర్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగనూర్‌కు చెందిన చిన్నయ్య(38) గ్రామంలోని ఓ రైస్‌మిల్లు ఆవరణలో నిలిపి ఉన్న రెండు డీసీఎంల మధ్యలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. గమనించిన చుట్టుపక్కల వారు విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నట్లు తెలిపారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

బిజినేపల్లి, మార్చి 21 : రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలైన ఘటన వట్టెంశివారులో శుక్రవారం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శంషాబాద్‌కు చెందిన సత్యరాజ్ గత కొంతకాలంగా బిజినేపల్లిలో ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం బైక్‌పై బిజినేపల్లి నుంచి జడ్చర్లవైపు వెళ్తూ జడ్చర్ల నుంచి బిజినేపల్లి వైపునకు వస్తున్న డీసీఎంను ఢీ కొట్టింది. దీంతో సత్యరాజ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. 108కు సమాచారం ఇచ్చి చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూల్ దవాఖానకు తరలించినట్లు తెలిపారు.

రెండు ఇండ్లలో చోరీ..

కల్వకుర్తి రూరల్, మార్చి 21 : కల్వకుర్తి పట్టణంలోని తిలక్‌నగర్, కల్యాణ్‌నగర్ కాలనీలో రెండు ఇండ్లలో శుక్రవారం గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. పట్టణంలోని తిలక్‌నగర్‌లోని శ్రీనూపవార్, కల్యాణ్‌నగర్‌లోని వెంకట్‌గౌడ్‌లు తమ కుటుంబసభ్యులతో కలిసి వేరే గ్రామాలకు వెళ్లడంతో ఇండ్లకు తాళం వేసి ఉండడాన్ని గమనించిన దుండగులు ఇండ్లలోకి చొరబడి శ్రీనూపవార్ ఇంట్లో మూడు తులాల బంగారు ఆభరణాలు, 40తులాల వెండి వస్తువులు, కొంత నగదు, వెంకట్‌గౌడ్ ఇంట్లో రెండుతులాల బంగారు ఆభరణాలు రూ.లక్ష నగదును దోచుకెళ్లారు. ఇంటికి చేరుకున్న బాధితులు ఇంటి తలుపులు బీరువాలు తీసి ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి క్లూస్ టీంతో చేరుకొని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వాహనం ఢీకొని మహిళ మృతి

వెల్దండ, మార్చి 21 : గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీ తుంకిబండ తండా వద్ద హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై ఓ మహిళ (50) నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో తీవ్రగాయాలతో పడి ఉండగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అప్పటికే మహిళ మృతి చెందింది. మృతదేహాన్ని కల్వకుర్తి దవాఖానకు తరలించారు. పెద్దాపూర్ పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జవాన్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

చారకొండ, మార్చి 21 : మండలంలోని బోడబండతండాకు చెందిన అమరుడైన ఆర్మీ జవాన్ మహిపాల్‌నాయక్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులకు కఠినంగా శిక్షించాలని ఆయన కుటుంబ సభ్యుడు లష్కర్‌నాయక్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుర్తు తెలియని దుండగులు గురువారం రాత్రి విగ్రహం ధ్వంసం చేశారని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసి జమ్ముకాశ్మీర్ కాల్పుల్లో 2004లో మరణించాడని చెప్పారు. విగ్రహం ధ్వంసం చేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రభుత్వంలో శాంతిభద్రతలు కరువు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బైకాని శ్రీనివాస్‌యాదవ్

నాగర్‌కర్నూల్, మార్చి 21 : కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంతోపాటు, సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా నాగర్‌కర్నూల్‌లో శాంతి భద్రతలు పూర్తిగా లోపించాయని బీఆర్ఎస్ నాయకులు బైకాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ శ్రీశైలం, నాయకులు నాగయ్య, తిరుమల్‌యాదవ్, తిరుపతయ్యయాదవ్‌లతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లాలో పరిస్థితులు చాలా దారుణంగా మారాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతిభద్రతలు లోపించాయని, మనుషులకు, పశువులకు భద్రత లేకుండా పోయిందన్నారు. ప్రత్యేకంగా హోంశాఖను సీఎం రేవంత్‌రెడ్డి వద్దనే ఉంచుకొని పరిపాలన అస్తవ్యస్థంగా కొనసాగిస్తున్నారన్నారు. జిల్లాలో ఇటీవల గొర్రెల దొంగతనాలు పెట్రేగి పోతున్నాయన్నారు. రెక్కాడితేనే డొక్కాడని గొల్ల కురుమలు వారి జీవాలను ఎండా, వానను లెక్క చేయకుండా పోషించుకొని జీవనం సాగిస్తున్నారని, అలాంటి వారి మందలపై పడి గొర్రెలను దొంగిలిస్తున్నా, ఫిర్యాదులు చేసినా పట్టింపు లేకుండా పోయిందన్నారు. నాగర్‌కర్నూల్ మండలంలోని శ్రీపురం గ్రామంలో 12గొర్రెలు, మంతటిలో14, గుడిపల్లిలో 26, చిన్న ముద్దునూర్‌లో 20, నర్సాయిపల్లిలో 6గొర్రెల దొంగతనాలు జరిగాయన్నారు. ఒక్కో గొర్రె విలువ 15నుంచి 20వేలు ఉండగా, గొర్రె పొట్టేలుకు 15నుంచి 30వేల వరకు ఉంటుందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బైకాని శ్రీనివాస్‌యాదవ్

దొంగతనాల కారణంగా గామాల్లో ఒక్కో గొర్రెల కాపరి రూ.2 నుంచి 3 లక్షల వరకు నష్టపోయారన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి గొల్ల కురుమలు అంటే చిన్నచూపు అయ్యిందని, రూ.లక్షల విలువ చేసే గొర్రెలు దొంగతనాలకు గురైతే ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకపోవడం వారి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. గొర్రెలు పోయాయని ఫిర్యాదు చేయడానికి స్టేషన్‌కు వెళితే మీరే దొంగతనం చేశారేమో అన్నట్లుగా పోలీసులు నిర్లక్ష్యంగా మాట్లాడడం దురదృష్టకరమన్నారు. దొంగతనాలకు సంబంధించిన ఘటనలపై బాధితులు పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించడం లేదన్నారు. ఒకే మండలంలో గొర్రెలు దొంగతనానికి గురైనా పోలీసులు చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే జిల్లా వ్యాప్తంగా గొర్రెల కాపరులతో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

అరెస్టులతో మత్స్యకారుల ఉద్యమాలను ఆపలేరు


కొల్లాపూర్‌లో అదుపులోకి తీసుకున్న పోలీసులు


బిజినేపల్లిలో ముందస్తుగా అరెస్టుకు గురైన మత్స్యకారులు

- తెలుగు, బెస్త రాష్ట్ర నాయకులు మద్దిలేటి

కొల్లాపూర్, మార్చి 21 : సీఎం రేవంత్ ప్రభుత్వం తెలుగు మత్స్యకారులకు ఇచ్చిన మాటను నెరవేర్చకుంటే తమ సత్తా ఏంటో చూపెడతామని అధికార పార్టీ నాయకులను ఇండ్ల ముందుకు కూడా రానివ్వమని వచ్చే స్థానిక ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్పుతామని తెలుగు బెస్త రాష్ట్ర నాయకుడు జలకం మద్దిలేటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అసెంబ్లీ ముట్టడి పిలుపులో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్‌కు వెళ్తున్న తెలుగు మత్స్యకారులను, మత్స్యకారుల నాయకులను పోలీసులు అరెస్టు చేసి కొల్లాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో తెలుగు మత్స్యకారులు ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. ఎన్నికలకు తెలుగు మత్స్యకారుల ఓట్ల కోసం హామీలు ఇచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న తెలుగు మత్స్యకారులను అరెస్టు చేయడం అంటే ఏరు దాటినాక పుట్టిని ముంచినట్లు అని వారు ఎద్దేవా చేశారు. అరెస్టు అయిన వారిలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు సుధాకర్, ఉపాధ్యక్షుడు పిట్టల సుధాకర్, డైరెక్టర్ రామయ్య, నాయకులు ఆంజనేయులు, బాలస్వామి, సాయిలు, నక్క నరేష్, కాశి, సుందరయ్య, సత్యనారాయణ, వెంకటస్వామి, శేషయ్య ఉన్నారు.

బిజినేపల్లిలో

బిజినేపల్లి, మార్చి 21 : మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన తెలుగు మత్స్యకార ముదిరాజ్ నాయకులను శుక్రవారం ఛలో అసెంబ్లీకి వెళ్లకుండా ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మత్స్యకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అల్లోజీ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కులస్తులను మరోసారి మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో బంగారయ్య, ముఖేష్, అంజి, శేఖర్, శివ, శ్రీశైలం, మల్లికార్జున్, ఉన్నారు.

వంగూరులో..

వంగూరు, మార్చి 21 : మత్స్య కార్మికుల సమస్యలపై శుక్రవారం తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడికి కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు ముందస్తుగా మత్స్యకార్మికుల ఇండ్లలోకి వచ్చి అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు.

అనంతరం పోలీసులు సొంత పూచికపై విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో డిండి ప్రాజెక్టు తిరుమలగిరి సొసైటీ చైర్మన్ మంతటి సైదులు, నాయకులు గోపాల్, రమేశ్, సాయిబాబు తదితరులు ఉన్నారు.

వంగూరులో మత్స్య కార్మికులను అరెస్టు చేసిన పోలీసులు


కొల్లాపూర్ మండలంలోని సోమశిల సమీపంలోని సప్తనదుల సంగమ ప్రాంతంలోని జలదివాసం నుంచి బయటపడిన సంగమేశ్వర ఆలయం, ఆలయాన్ని శుభ్రం చేస్తున్న భక్తులు కొల్లాపూర్, మార్చి 21 :

చేనేత హస్తకళా మేళా ప్రారంభించిన డీఎస్పీ

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 21 : జిల్లా కేంద్రంలోని లహరి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ హ్యాండ్లూమ్ మేళాను గురువారం రాత్రి స్థానిక డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు జ్యోతిప్రజ్వలన చేసి చేనేత హస్తకళ హ్యాండ్లూమ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

చేనేత హస్తకళ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ

ఆస్తిపన్ను వసూలు చేయాలి

- అదనపు కలెక్టర్ దేవసహాయం

కల్వకుర్తి, మార్చి 21 : మార్చి 31 నాటికి కల్వకుర్తి మున్సిపాలిటీలో 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలని అదనపు కలెక్టర్ దేవసహాయం వార్డు ఆఫీసర్లను ఆదేశించారు. శుక్రవారం కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టణ పరిధిలో కమర్షియల్ వ్యాపారులకు ట్రేడ్ లైసెన్సులు ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్, మేనేజర్ రాజకుమారి పాల్గొన్నారు.

మానవ అక్రమరవాణా అరికట్టడంపై శిక్షణ

తిమ్మాజిపేట,మార్చి 21 : మండలకేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో మహిళ సంఘాలకు మానవ అక్రమ రవాణాపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో మానవ అక్రమ రవాణ జరుగుతుంటే ఎలా అడ్డుకోవాలనితదితర అంశాలను ఎంపీఎం బాలస్వామి తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎస్సై ప్రిస్కిల్లా, సంఘం అధ్యక్షురాలు అమృతమ్మ పాల్గొన్నారు.

విద్యారంగం విస్మరించిన కాంగ్రెస్

అచ్చంపేటటౌన్, మార్చి 21 : విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తాలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేస్తూ ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నవీన్, ప్రవీణ్, శ్రావణ్, అపజిత్, కృష్ణ, కార్తీక్ పాల్గొన్నారు.

ఒకే దేశం, ఒకే ఎన్నికలు రావాలి

కల్వకుర్తి, మార్చి 21 : ఒకటేదేశం, ఒకే ఎన్నికల విధానం రావాలని, ఇందుకోసం యువత రాజకీయాల్లోకి రావాలని స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

చలో ఢిల్లీ పోస్టర్ విడుదల

కల్వకుర్తి, మార్చి 21 : కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలనే డిమాండ్‌తో ఈనెల 28న చలోఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శివశంకర్ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. దేశవ్యాప్తంగా 10కోట్లపైపైగా కార్మికులు నిర్మాణ రంగంలో పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు పరుశరాములు, పాల్గొన్నారు.

పీఎల్ఆర్ఐ సాగుజలాలను నల్లగొండ జిల్లాకు తరలించొద్దు

కల్వకుర్తి, మార్చి 21 : పాలమూరు- రంగారెడ్డి పథకం ద్వారా నల్గొండ జిల్లాకు సాగునీరు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 22న కల్వకుర్తి పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు పాలమూరు అధ్యయన వేదిక కల్వకుర్తి జేఏసీ నాయకులు అడ్వకేట్‌లు వెంకట్‌గౌడ్, రాంగోపాల్ తెలిపారు. ఉదయం10 గంటలకు మేధావులు, రాజకీయ నాయకులు హాజరుకావాలన్నారు.

పిల్లలకు స్నేహపూర్వక న్యాయసేవల పథకం

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 21 : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్ష, కార్యదర్శుల ఆదేశాల మేరకు.. శుక్రవారం బాల నేరస్తుల సంస్థ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు స్నేహపూర్వక న్యాయ సేవల రక్షణ పథకం నల్సా చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్స్ స్కీం) కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుమార్ శ్రీనిధి రెండోపౌరసేవల న్యాయాధికారి మాట్లాడారు. కార్యక్రమంలో ఏసీపీ శ్రీరామ్ ఆర్య, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్‌కౌన్సిల్‌ప్యానల్ అడ్వకేట్ ఖాజ పాల్గొన్నారు.

ఇస్రోను సందర్శించిన విద్యార్థులు

కొల్లాపూర్ రూరల్, మార్చి 21: పట్టణంలో ఆర్ఐడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కలాం డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్‌సెంటర్ 9వతరగతి విద్యార్థులు సందర్శించారు. వారి వెంట సైన్స్ ఉపాధ్యాయురాలు కుసుమలత ఉన్నారు.

నిర్బంధించాలి చూస్తే ఊరుకోం

వెల్దండ, మార్చి 21 : అరెస్టులతో అణచివేయాలని చూస్తే ఊరుకునేది లేదని ప్రజలు, విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తామని పీడీఎస్‌యూ రాష్ట్రకార్యదర్శి సంతోష్ నాయక్ అన్నారు. శుక్రవారం అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో పీడీఎస్‌యూ, అంగన్‌వాడీ టీచర్లను పోలీసులు ముందస్తు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.